క్లుప్తంగా

పెద్దశెట్టిపల్లెలో మెడికల్ క్యాంపు

ప్రొద్దుటూరు క్రైం : ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా మండలంలోని పెద్దశెట్టిపల్లెలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. కామనూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులు గ్రామంలోని ప్రజలకు బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలతో పాటు బాలింతలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈఓ దేవరాజు, 104 సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సీహెచ్‌ఓ సంధ్యారాణి, ఏఎన్ఎం ప్రమీలా, ఆశా వర్కర్ రాధికా మేరి, అంగన్‌వాడి వర్కర్లు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

మైదుకూరు : హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్ర బాబు కోరారు. మైదుకూరులోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ వద్ద శనివారం విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. పెండింగ్ మెస్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ జ్యోతి

పోరుమామిళ్ల : మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గిరినగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి పాల్గొని 130 మంది రోగులను పరీక్షించి వైద్యసేవలందించారు. శిబిర నిర్వాహకులు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, గిరిప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ బ్రయాన్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుచేసి స్పెషలిస్ట్ వైద్యులచే వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నామన్నారు. గ్రామాల్లో రాబోవు రోజుల్లో మరింత విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలందిస్తామన్నారు. గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ కల్వకూరి రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆషాఢమాసం మూడవ శనివారం సందర్భంగా వేకువజాము నుంచే స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ పూజారి పెంచలయ్యస్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

రేపు గ్రామసభ

చాపాడు : మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణవేణి తెలిపారు. ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ గ్రామ సచివాలయం వద్ద గ్రామ నిర్వహించే సభలో అర్హత కలిగిన ఎవరైనా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అందరివాడు వైఎస్ఆర్



ప్రొద్దుటూరు: దివ్యాంగులకు స్కూటీలు అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు



మైదుకూరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు



బద్వేలు : గుంతపల్లె క్రాస్ రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధ, వైఎస్సార్‌సీపీ నేతలు

ప్రొద్దుటూరు : డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తన రాజకీయ జీవితంలో అందరి వాడు అనిపించుకున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ తన ప్రత్యర్థులతో కూడా ప్రశంసలు పొందారన్నారు. వైఎస్ జయంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ గురించి ఎంత చెప్పినా తక్కువ అవుతుందన్నారు. ఆయన గురించి ఒక పుస్తకం రాయవచ్చని తెలిపారు. రాజకీయాల్లో నేతగా, కుటుంబ వ్యవస్థలో తండ్రిగా, సమాజంలో అందరికి మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. అన్ని కోణాల్లో ఆయన గొప్పతనం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఓటమెరుగని ప్రజా నాయకుడు వైఎస్ అని చెప్పారు. చంద్రబాబు హయాంలో హైటెక్ పరిపాలన ఉండేదని, వైఎస్ అధికారంలోకి వచ్చాక రైతు పక్షపాతిగా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులను నిర్మించారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారందరూ వైఎస్ జయంతిని నిర్వహించుకుంటున్నారన్నారు. చిరకాలం ప్రజల హృదయాల్లో వైఎస్ జీవించే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, రాజుపాళెం ఇన్‌చార్జి ఎంపీపీ ఎస్ఏ నారాయణరెడ్డి, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు మార్తల ఓబుళరెడ్డి, రాజారాంరెడ్డి, అగస్త్యేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్, లక్ష్మీనారాయణరెడ్డి, గంజికుంట శివారెడ్డి, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కల్లూరులో వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేంద్రరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకట సుబ్బయ్య, నాయకులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌లో..

వైఎస్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక కూరగాయల మార్కెట్‌లో ఆయన విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ అసోసియేషన్ నాయకులు యఖిన్ వల్లి, జాఫర్, దాదాపీర్, ఆర్.అహ్మద్ హుస్సేన్, షబ్బీర్, ఆర్‌పీసీపీ మెంబర్ కాశర్ల నాగేశ్వారెడ్డి, ద్వార్ల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు స్కూటీలు అందించిన ఎమ్మెల్యే ..

వైఎస్ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తన సొంత డబ్బు వెచ్చించి రూ.5లక్షలు విలువ చేసే నాలుగు టీవీఎస్ జెస్ట్ స్కూటీలను కొనుగోలు చేసి దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. 4వ వార్డులో వలంటీర్‌గా పనిచేస్తున్న మెర్సి కుమార్తె కిడ్నీ జబ్బుతో బాధ పడుతుండగా వైద్యం కోసం ఎమ్మెల్యే రాచమల్లు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, ఆర్‌పీసీపీ మెంబర్ కాశర్ల నాగేశ్వారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు వరికూటి ఓబుళరెడ్డి, కమాల్, సత్యం, జిలాన్, సికిలిగిరి ఇర్ఫాన్ బాషా, పాతకోట వంశీధర్‌రెడ్డి, ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మోతుకూరి జయలక్ష్మి బాలకృష్ణ, గుమ్మళ్ల పద్మావతి, పార్వతి, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ కార్యాలయంలో..

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నల్లం రవిశంకర్ ఆధ్వర్యంలో శనివారం వైఎస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అక్కినేని అభిమానులు శ్రీపతి మనోహర్, రమేష్, ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యుడు సుంకు కిశోర్, సాధిక్, అనిల్, నరసింహ పాల్గొన్నారు.

రాజుపాళెంలో..

రాజుపాళెం : వైఎస్ జయంతి వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కొర్రపాడులో మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, పగిడాలలో వెల్లాల దేవస్థానముల చైర్మన్ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి తదితరులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే కొర్రపాడులో వైఎస్సార్ మిత్రుడు దొంతిరెడ్డి నారాయణరెడ్డి విగ్రహానికి సూర్యం పూలమాలలు వేశారు.

మైదుకూరులో వైఎస్సార్‌కు ఘన నివాళి

మైదుకూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరులో శనివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. గజ పూలమాల చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి వైఎస్సార్‌సీపీ నాయకులకు తినిపించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి, గల్లా నరసింహారెడ్డి, కేపీ లింగన్న, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం

ఖాజీపేట : పేదల పెన్నిధి, పేదల పక్షపాతి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలని ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. సుంకేశుల గ్రామంలోని విగ్రహానికి గంగాధర్‌రెడ్డి ఎంపీపీ అబుబకర్‌సిద్దిక్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, తవ్వారిపల్లె నాయకుడు అమరేశ్వర్‌రెడ్డి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. తుడుమలదిన్నె గ్రామంలో సర్పంచ్ కొత్తపల్లె కృష్ణారెడ్డి నివాళి అర్పించారు.

దువ్వూరులో..

దువ్వూరు : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా దువ్వూరు సెంటర్‌లోని మహానేత విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్ జోహార్లు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, సర్పంచ్ దండు చెండ్రాయుడు, మండల కన్వీనర్ చిరంకి బాషా, రాజారెడ్డి, అమీర్, అక్తావుల్లా, రమణయ్య, సాల్మీ, ఖాజాపీర్, హరికృష్ణ, ఆశీర్వాదం, నరసింహారెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

చాపాడులో

చాపాడు : చాపాడులో శనివారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చాపాటి రాజశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానికులు స్వీట్లు పంపిణీ చేశారు. జయరామిరెడ్డి, సీవీ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, జయరాజు, పల్లవోలు రమణయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని పడమర అనంతపురం గ్రామంలో సీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. అన్నవరం గ్రామంలో సచివాలయాల మండల కన్వీనర్ అన్నవరం రామోహన్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

చిరస్మరణీయుడు రాజశేఖరరెడ్డి

దువ్వూరు : వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో శనివారం రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తెలియని వారు ఉండరని తెలిపారు. 2004 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆరోగ్యశ్రీ, 108 వాహనాలను ప్రవేశపెట్టి రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని ఎంతో మందిని కాపాడిన ప్రాణదాత అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీలు ఖాదర్‌బాషా, ప్రతాప్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషా, చంద్ర, వీరశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

బద్వేలు అర్బన్ : ఎవరూ చేయలేని విధంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాక వాటిని అమలు పరిచిన ఘనత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. స్థానిక గుంతపల్లె క్రాస్‌రోడ్డు, ఎన్‌జీవో కాలనీ, బైపాస్‌రోడ్డులలోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, పోలిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి శ్రీరాములు, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సత్యం, చెన్నయ్య, వార్డు ఇన్‌చార్జిలు శివయ్య, ప్రతాప్‌కుమార్, రమణ, నాగేశ్వర్‌రావు, నారాయణరెడ్డి, కేశవరెడ్డి, తిరుపతిరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, శ్రీరాములు, రమేష్‌బాబు, మౌలాలి, రెడ్డెయ్య, షఫి, రజనీకాంత్, నరసింహులు, ప్రతాప్‌కుమార్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : స్థానిక ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఇంట్లో వైఎస్సార్ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం, అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. రంగసముద్రం పంచాయతీ వైఎస్ఆర్ స్మృతివనంలో సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌ప్రెసిడెంట్ కరెంట్ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం బాషా, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలు మహబూబ్‌పీరా, కల్వకూరి రమణ, గురప్ప, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, పార్టీ జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, యూత్ కన్వీనర్లు గిరిప్రణీత్‌రెడ్డి, సాయినారాయణరెడ్డి, కోఆప్షన్ మెంబర్ అల్లా, మాజీ మెంబర్ ఇస్సాక్, పార్టీ నాయకులు బోరు రామసుబ్బారెడ్డి, హబీబ్, ఓబన్న, తులసి సురేష్, బూతప్ప, తదితరులు పాల్గొన్నారు.

గోపవరంలో..

గోపవరం : మండలంలో గ్రామగ్రామాన ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఉదయం నుండే విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాచాయపేట వైఎస్సార్ విగ్రహం వద్ద భారీగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ పుల్లయ్య, సర్పంచ్ నాగేంద్ర, పార్టీ నాయకులు సాంబశివారెడ్డి, హరికృష్ణారెడ్డి, టి.వెంకటసుబ్బయ్య, సుందర్‌రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, గుమ్మడి, ఎస్సీసెల్ కన్వీనర్ తిరుపాలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

కాశినాయనలో...

కాశినాయన : మండలంలోని ఆనంవారిపల్లె సర్కిల్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ డి.సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎన్.విశ్వనాథరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్యఆచారి, కొండ్రాజుపల్లె సర్పంచ్ శారదాదేవి, గురుప్రభాకర్‌రెడ్డి, గురుబ్రహ్మం, వెంకటసుబ్బయ్యలతో పాటు వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

బి.కోడూరులో..

బి.కోడూరు : మండలంలోని రెడ్డివారిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కలసపాడులో..

కలసపాడు : స్థానిక మూడురోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఏపీ టూరిజంశాఖ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎ.విజయభాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్, పురుషోత్తంరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రాజుపాలెం, తెల్లపాడు గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. పులివీరారెడ్డి, కె.అంకిరెడ్డి, నారాయణ రెడ్డి, పుల్లారెడ్డి, కాతాసుబ్బారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జయన్న, సంజయ్‌రాజు, ఎ.వెంకటరామిరెడ్డి, సురేష్, పుల్లారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అట్లూరులో..

అట్లూరు : అట్లూరు క్రాస్‌రోడ్డు, రెడ్డిపల్లి, కొండూరు, కుంభగిరి క్రాస్‌రోడ్డులలో వెలసిన వైఎస్సార్ విగ్రహాలకు మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డిలు పాలాభిషేకం నివాళులర్పించారు. మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు బోవిళ్ల పిచ్చిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డయ్య, పెంచల్‌రెడ్డి, అట్లూరు సుబ్బరాయుడు, లక్ష్మిరెడ్డి, రాజారెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బి.మఠంలో ..

బ్రహ్మంగారిమఠం : వైఎస్ జయంతిని మండలంలో శనివారం నిర్వహించారు. లింగాలదిన్నెపల్లె క్రాస్ రోడ్డులో ఉన్న వైఎస్ విగ్రహానికి మల్లేపల్లె పంచాయతీ ఉపసర్పంచ్ సి కొండారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోరుమామిళ్లలో కేక్ కట్ చేసి పంచుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



రాజుపాళెం: కొర్రపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సూర్యం



గోపవరం : రాచాయపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కల్లూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కల్లూరు నాగేంద్రారెడ్డి, నాయకులు



ఖాజీపేట: సుంకేశుల గ్రామంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



దువ్వూరు : నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చాపాడు : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ప్రొద్దుటూరు : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు, నాయకులు



కాశినాయన : ఆనంవారిపల్లెలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



బి.కోడూరు : రెడ్డివారిపల్లెలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కలసపాడులో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అట్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బ్రహ్మంగారిమఠం: లింగాలదిన్నెపల్లెలో కేక్‌ను కట్ చేస్తున్న నాయకులు

చింతకుంట గ్రామానికి మహర్దశ

రూ.2.5 కోట్ల వ్యయంతో పీహెచ్‌సీకి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి భూమి పూజ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు : చింత కుంట గ్రామానికి మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో శనివారం రూ.2.5 కోట్లతో నూతన నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.28.8 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని మార్చి నెలాఖరుకు పూర్తి చేసి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందిస్తారన్నారు. రైతులకు సలహాలు, సూచనలు ఆర్‌బీకే సిబ్బంది ఇస్తారని పేర్కొన్నారు. రైతులందరూ ఆర్‌బీకే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చింతకుంట గ్రామంలో త్వరలోనే రూ.1.20 లక్షలతో షాదీఖానా నిర్మాణ పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఈఈ నరసింహారెడ్డి, డీఈ కంబగిరి, ఏఈ రజియ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సురేష్ బాబు, రోషిణి, ఇన్‌చార్జి సర్పంచ్ కోగటం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

దువ్వూరు : మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన సర్పంచ్ రాజుపాళెం మాబు షరీఫ్ శనివారం ఉదయం చింతకుంట గ్రామానికి ఎమ్మెల్యే కార్యక్రమానికి ద్విచక్రవాహనంలో బయల్దేదారు. చింతకుంట చెరువు సమీపానికి రాగానే ద్విచక్రహనం అదుపు తప్పి కిందపడటంతో ఆయన తలకు గాయమైంది. గాయపడిన సర్పంచ్ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.

టీడీపీ నాయకులే వర్గం మారారు

– మున్సిల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



మాట్లాడుతున్న బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : టీడీపీ నేతలంతా మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి వర్గం నుంచి ప్రవీణ్ కుమార్‌రెడ్డి వర్గంలో చేరారే తప్ప వైఎస్సార్‌సీపీ నుంచి ఎవరూ టీడీపీలోకి వెళ్లలేదని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. ఎల్లో మీడియా దీనిని హైలెట్ చేసి సీఎం సొంత జిల్లాలో వైఎస్సార్‌సీపీకి భారీ షాక్ అని చూపించడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ పాణ్యం సావిత్రమ్మ, సుబ్బరాయుడు దంపతులు 2014 ఎన్నికల్లో ముక్తియార్ వెంబడి వైఎస్సార్‌సీపీలో చేరారని తెలిపారు. ముక్తియార్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పోటీ చేసి ఓడిపోయాక కొంత కాలానికి ఆయనతోపాటు పాణ్యం సావిత్రమ్మ టీడీపీలో చేరారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వారు వైఎస్సార్‌సీపీ జెండా పట్టలేదని తెలిపారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీవుల్లాతో పాటు ఆయన సోదరులు మొదటి నుంచి వరదరాజులరెడ్డి వర్గంలోనే ఉంటూ టీడీపీలో కొనసాగుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వెంబడి వెళ్లి చంద్రబాబు సమక్షంలో అదే పార్టీలో చేరారన్నారు. వర్గం మారారే తప్ప వారు మా పార్టీ నుంచి వెళ్లలేదని తెలిపారు. ఏనాడు జబీవుల్లా సోదరులు తమ పార్టీలో లేరని పేర్కొన్నారు. చత్రిగడ్డ బాషా సైతం ఏనాడూ తమ వెంట లేరని తెలిపారు. 22వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న మహ్మద్ గౌస్‌తోపాటు ఆయన తండ్రి వైఎస్ మహ్మద్ 2019 ఎన్నికల్లో టీడీపీ ఏజెంట్లుగా కూర్చున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక వారు వైఎస్సార్‌సీపీలోకి రావడంతో మహ్మద్ గౌస్‌ను ఏకగ్రీవంగా కౌన్సిలర్‌గా గెలిపించామన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడంతో ఆరు నెలల క్రితం మహ్మద్ గౌస్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. ఇప్పుడు ఆయన టీడీపీలో చేరారన్నారు. చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువ కప్పుకున్న నాయకులెవ్వరూ 2019 ఎన్నికల్లో తమ వెంట లేరన్నారు. అలా ఉన్నట్లు నిరూపిస్తే తాను మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. 13వ వార్డు కౌన్సిలర్ సికిలిగిరి ఇర్ఫాన్ బాషా, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద మాట్లాడారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

కడప ఎడ్యుకేషన్: యువత అవకాశాలను అందిపుచ్చుకుని టెక్నాలజీ పరంగా ముందు వరసలో నిలవాలని సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి సూచించారు. కడప నగరంలోని గురుటెక్ వారి ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులకు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంబవరం ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాలను అందిస్తున్న గురుస్వామిని అభినందించారు. రిటైర్డ్ డిప్యూటీ ఈఓ నాగమునిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ దుర్గాప్రసాద్, గురుటెక్ డైరెక్టర్ గురుస్వామి, సీఈఓ చైతన్య పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరం రవీంద్ర నగర్, బాలాజీ నగర్‌లలో బీజేపీ నాయకులు శ్రీరంగ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తున్న మోదీని మరోమారు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హరినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ లక్ష్మీనారాయణరెడి తదితర నాయకులు పాల్గొన్నారు.